క్లుప్తంగా

బీటీ రోడ్డుకు భూమిపూజ



ఆర్మూర్ : ఆర్మూర్ మండలంలోని చేపూర్‌లో బీటీరోడ్డుకు సోమవారం సర్పంచ్ టీసీ సాయన్న భూమి చేశారు. గ్రామంలో నెలకొన్న రోడ్డు సమస్యను ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించి ఆర్అండ్‌బీ అధికారులకు రోడ్డు వేయాలని సూచించారు. దీంతో జాతీయ రహదారి నుంచి చేపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డును ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేశారు.

సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో ధర్నా

నవీపేట : సీపీఐ(ఎంఎల్) దీక్షా దివస్‌ను పురస్కరించుకుని మండల కేంద్రంలోని తహశీల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) బోధన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) నాయకులు గంగాధర్, సాయిలు, రమేశ్, చిన్నుబాయి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

నందిపేట్ (ఆర్మూర్): రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నందిపేట మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట డీలర్లు సమ్మె చేశారు. ప్రభుత్వం గతంలో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. నందిపేట్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ద్యాగ నవీన్, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ మండలంలోని వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో పర్యావరణ దినోత్సవం

మోర్తాడ్ : మోర్తాడ్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పర్యావరణ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ దినోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ సెమినార్‌ను నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి పెద్దన్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మద్రి భూపతి, రవీందర్, దశరథ, బ్యూలా, పద్మ, అవంతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

భీమ్‌గల్ : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన అర్షద్‌కు వెన్నుపూసకు గాయం అవ్వడంతో విషయం తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ సోమవారం అర్షద్ ను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

రేపు కలెక్టరేట్ ముట్టడి

నవీపేట:వికలాంగుల పింఛన్ పెంపు కోసం రేపు వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ను ముట్టడిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మానికొల్ల గంగాధర్ సోమవారం పేర్కొన్నారు. ఈ ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. పీవో న. 34ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ హాజరయ్యే ఆందోళనకు అధిక మొత్తంలో వికలాంగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్‌పీ మండల నాయకులు రమేష్, భయ్య సతీష్, పంతులు, పోశెట్టి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

రెంజల్(బోధన్):మండలంలోని సాటాపూర్‌లో గల పెద్దమ్మతల్లి ఆలయ ప్రహరీ నిర్మాణ పనులను సోమవారం స్థానిక సర్పంచ్ ఎఖార్‌పాష ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ రూ. 5 లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ వివరించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులతో పాటు ముదిరాజ్ కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

మండల కాంప్లెక్స్ పనుల పరిశీలన



రుద్రూర్ : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మండల కాంప్లెక్స్ భవనాన్ని సోమవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జూన్ 20వ తేదీ వరకు పనులను పూర్తి చేసి అధికారులకు అప్పజెప్పాలని కాంట్రాక్టర్ ఆదేశించారు. స్పీకర్ వెంట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి నేరుగంటి బాలరాజు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ తోట సంగయ్య ,వింటో మాజీ చైర్మన్ పత్తి రాము, నాయకులు నాగేందర్, తిగుళ్ల రాజా వరప్రసాద్ తదితరులున్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణం

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి కోటగిరి మండలంతో పాటు ఆయా గ్రామాల నుండి బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ ప్రతి పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కాలుష్య కోరల్లో పూలాంగ్

- వాగులో ఫ్యాక్టరీల వ్యర్థాలు
- ఆందోళన చెందుతున్న పరిసర ప్రాంత ప్రజలు



ముల్లంగి(బి) శివారులో వాగులో పారుతున్న మురికి నీరు



మండలంలోని కృష్ణనగర్ చెక్‌డ్యాం వద్ద కలుషిత నీటిలో వస్తున్న నురుగు

మాక్లూర్: మాక్లూర్ మండలం సరిహద్దు నుంచి ప్రవహిస్తున్న పూలాంగ్ వాగు నీరు కలుషితమవుతుంది. కెమికల్స్‌తో కూడిన మురికి నీరు విషం చిమ్ముతు నురుగులతో ప్రవహిస్తుండటంతో పరిసర గ్రామాల ప్రజలు వారి పశువులు, గొర్రెలు నది వైపు వెళ్లనీయకుండా జాగ్రత పడుతున్నారు. పొరపాటున వెళ్లి అ నీరు తాగిన పశువులు మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బొర్గాం (కె) నుంచి కృష్ణనగర్, ముల్లంగి (బి), బొంకన్‌పల్లి, గొట్టిముక్కల, మెట్‌పల్లి, వల్లభపూర్, చిక్లి, గుంజ్లి ద్వారా వాగు ప్రవహిస్తూ నవీపేట మండలం నాలేశ్వర్ వద్ద గోదావరిలో కలుస్తుంది. సుమారు 20 కిలోమీటర్ల పొడవున ఉన్న ఈ వాగు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ప్రవహించేది. పశువుల, గొర్రెల కాపర్లు ఈ వాగులో స్నానాలు చేస్తూ పశువులను, గొర్రెలను నీటితో శుభ్రం చేస్తుండే వారు. దప్పిక వేస్తే చెలిమే తవ్వి నీరు తాగేవారు. కాలక్రమేణ ఎగువన ఉన్న కొన్ని ఫ్యాక్టరీలు వ్యర్థాలను ఈ వాగులోకి వదిలి వేయటంతో ప్రస్తుతం డ్రెయినేజీని తలపిస్తోంది. పొరపాటున వాగులో నీరు తాగిన పశువులు మృత్యువాత పడుతున్నాయి.

వాగు నీరు తాగేవాళ్లం



ఒకప్పుడు ఈ వాగులో నీళ్లు తెల్లగా స్వచ్ఛంగా ఉంటుండే. ఎండాకాలంలో పొద్దంతా ఈ వాగులో చేపలు పట్టుకుంటూ గడిపేవాళ్లం. దూప అయితే అదే నీరు తాగుతుంటిమి. ఇప్పుడు అట్లలేదు. వాగు నీరు భయంకరమైన మురికి వాసనతో నురుగులు కక్కుతుంది. ఈ నీటిని తాకాలంటేనే భయం వేస్తుంది.

– దూడ రాజేశ్వర్, గొర్రెల కాపరి, చిక్లి

విద్యుత్ సరఫరాలో తెలంగాణే ఫస్ట్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



బోధన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

ఆర్మూర్ : నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తు దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా ఉందని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రీయ ఫంక్షన్ హాల్ సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'విద్యుత్ దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ఇది 'పవర్ ఫుల్' తెలంగాణ అని ఈ వెలుగు జిలుగుల తెలంగాణ ఆవిష్కరణకు కర్మ, కర్త, క్రియ సీఎం కేసీఆర్ అని అన్నారు. ఒక్క ఆర్మూర్ నియోజకవర్గానికే రూ. 320 కోట్ల విద్యుత్ సబ్సిడీ వచ్చిందన్నారు. నాయీ బ్రాహ్మణులకు, దోబీ ఘాట్లకు, లాండ్రీ షాపులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుందని, 50శాతం సబ్సిడీని చేనేత రంగానికి అందిస్తోందన్నారు. పలువురు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, వైస్ చైర్మన్ షేక్‌మున్ను జెడ్పీటీసీ మెట్టు సంతోష్, ఎంపీపీలు పస్క నర్సయ్య, ప్రభాకర్, పస్క నర్సయ్య, జెడ్పీ సీఈవో గోవింద్, విద్యుత్ డీఈ హరిచంద్ నాయక్, ఏడీఈ శ్రీధర్, సర్పంచులు, ఎంపీటీసీలు, విద్యుత్ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణలో పథకాలు చరిత్రాత్మకం

బోధన్ : సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. సోమవారం పట్టణ శివారులోని ఏఆర్‌గార్డెన్‌లో విద్యుత్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విద్యుత్ ప్రగతి విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చి సీఎం కేసీఆర్ కరెంట్ కష్టాలను తీర్చారన్నారు. విద్యుత్ డివిజన్ శాఖ డీఈ ఎండీ ముక్తార్ మాట్లాడుతూ రెంజల్ మండల కేంద్రంలో 220 కెవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి లో వోల్టేజీ సమస్యను పరిష్కరించామన్నారు. ఎన్పీడీసీఎల్ డివిజన్ డీఈ ఎండీ ముక్తార్, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్, ఏఎంసీ చైర్మన్ వీఆర్‌దేశాయ్, వైస్ చైర్మన్ ఎండీ షకీల్, ఎంపీపీలు బుద్దె సావిత్రి రాజేశ్వర్, శ్రీనివాస్, జెడ్పీటీసీ సవిత బుచ్చన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎస్ నాగేశ్వర్‌రావు

ఆర్మూర్‌టౌన్ : ఓట్ల వేటలో పడి కేసీఆర్ విద్యారంగాన్ని పూర్తి విస్మరిస్తున్నారని పీడీఎస్‌యూ ఆల్ ఇండియా యూనివర్సిటీల కో–ఆర్డినేటర్ ఎస్ నాగేశ్వర్‌రావు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో సోమవారం పీడీఎస్‌యూ నాయకుల రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు, వసతి గృహాలకు, గురుకుల, విశ్వవిద్యాలయాలలో కనీస వసతులు, విద్యా సౌకర్యాలు సమకూర్చడానికి ప్రత్యేక ఆర్థిక నిధులు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, ఆజాద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.సంధ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఖిల్ తదితరులున్నారు.

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



ఆర్మూర్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్మూర్ మండల అధ్యక్షుడిగా ఇసాపల్లి గ్రామానికి చెందిన వేంపల్లి శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యాం ప్రసాద్ తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న భరత్ చంద్ర స్కూల్లో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా కోశాధికారి రాంగిరి నర్సయ్య, బీసీ మహిళా రాష్ట్ర కార్యదర్శి అరుణ జ్యోతి, కార్మిక సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ సంతోష్ గౌడ్, బీసీ మహిళ అధ్యక్షురాలు వీణగౌడ్, ఆర్మూర్ డివిజన్ కమిటీ అధ్యక్షులు ఎస్ రుక్మాజి, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు పుష్పలత, అధికార ప్రతినిధి సరిత, జిల్లా నాయకురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీ బలం పుంజుకుంటోంది

- బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్



మాట్లాడుతున్న సునీల్ బన్సల్

మోర్తాడ్(బాల్కొండ) : తెలంగాణలో బీజేపీ బలం పుంజుకుంటుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోది సాధించిన విజయాలే తెలంగాణ బీజేపీకి బలం తెచ్చిపెట్టాయని తెలిపారు. సోమవారం కమ్మర్‌పల్లి మహాజన్ సంపర్క్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను మట్టికరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కార్యకర్తల కృషితోనే తాను ఎంపీగా గెలిచానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండల లక్ష్మీనారాయణ, పల్లె గంగారెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, రుయ్యాడి రాజేశ్వర్, గద్దె భూమన్న, మేడపాటి ప్రకాష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మోరెపల్లి సత్యనారాయణ, మల్కన్నగారి మోహన్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, జీవీ నర్సింహారెడ్డి, స్రవంతిరెడ్డి, శైలెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువుల కృత్రిమ గర్భధారణపై అవగాహన



ఆర్మూర్ : ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పశుగణన అభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ మంజులవాణి ఆదేశాల మేరకు పశు సంతతిపై గోపాల మిత్ర పర్యవేక్షకుడు శ్రీఖర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎస్–2 వాడకం, పశువుల కృత్రిమ గర్భధారణపై అవగాహన కల్పించారు. రైతులు ఉమ్మెడ సంతోష్, యోగేష్, బాబన్న, దయానంద్, సాయన్న, గోపాల మిత్ర సిబ్బంది రాజన్న తదితరులు పాల్గొన్నారు.

గోసంగిలకు దళితబంధు అందించాలి



ఎమ్మెల్యే షకీల్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

బోధన్ : సమాజంలో అత్యంత వెనుకబడిన గోసంగిలకు దళిత బంధు పథకం లబ్ధి చేకూర్చి ఆదుకోవాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్‌ను గోసంగి సంఘం జిల్లా, మండలా ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం పట్టణ కేంద్రంలోని స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోసంగి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంధం రాజేశ్ మాట్లాడుతూ గోసంగి సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయాలని విన్నవించినట్లు వివరించారు. నవీపేట మండలంలోని అబ్బాపూర్ (బీ)లో మిషన్‌కాకతీయ పథకం ద్వారాతీసిన గుంత నీళ్లలో మునిగి చనిపోయిన ముగ్గురు చిన్నారుల కుటుంబాలకు దళితబంధు అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. నరేష్, ప్రతినిధులు సురేష్, గంగాధర్, వెంకటేష్, సాయిలు,కొండపల్లి గంగాధర్, రాములు, సాదుల వీరేశం, రాజేందర్‌గిరి, ప్రకాష్ గిరి పాల్గొన్నారు.

ఆదర్శ రైతుకు అభినందన

బోధన్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని సాలూర మండల కేంద్రానికి చెందిన రైతు కెజీ గంగారాంను ఆదర్శ రైతుగా ఎంపిక చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణ కేంద్రంలోని స్వగృహంలో ఎమ్మెల్యే షకీల్ ఆదర్శ రైతును జ్ఞాపికతో సత్కరించి అభినందించారు. ఏఎంసీ చైర్మన్ వీఆర్‌దేశాయ్, వైస్ చైర్మన్ ఎండీ షకీల్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎడపల్లి(బోధన్) : ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ పురం సాయిలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో సోమవారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు రూ. లక్ష ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ రజితయాదవ్, ఎంపీటీసీ సంజీవ్, నాగేందర్‌రెడ్డి, మాజిత్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



ఆర్మూర్‌టౌన్ : పర్యావరణ పరిరక్షకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఆర్మూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జీ నసీమా సుల్తానా అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ దీప్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నా రెడ్డి, సామాజిక సేవకుడు తులసి పట్వారి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రతినెలా మున్సిపల్ సమావేశం నిర్వహించాలి

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ మున్సిపల్‌లో ప్రతినెల సాధారణ సమావేశం నిర్వహించాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్మూర్ మున్సిపల్‌లో జరుగుతున్న వ్యవహారాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికి చట్టప్రకారం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సమావేశం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

జెన్‌కోలో దశాబ్ది ఉత్సవాలు..

బాల్కొండ: మెండోరా మండలం శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద గల జెన్‌కో కార్యాలయంలో సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాడు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఛీప్ ఇంజినీర్ రమేశ్ బాబు ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రంలో విద్యుత్తు ప్రగతిని గురించి డాక్యుమెంటరీ ద్వారా వివరించారు. ప్రత్యేక రాష్ట్రంలో విద్యుత్ రంగం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో డీఈ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలను స్కూళ్లలో చేర్పించాలి



మిర్దాపల్లిలో పిల్లలను బడిలో చేర్పించుకుంటున్న టీచర్లు



బుస్సాపూర్‌లో..

బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు సమాయత్తమయ్యారు. సోమవారం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



పచ్చలనడ్కుడలో..



లక్కంపల్లిలో..



దూపల్లిలో..

రెండేళ్ల ప్రొబెషనరీ పీరియడ్ తర్వాతే..

మోర్తాడ్(బాల్కొండ): కాంట్రాక్టు పద్ధతిలో నియమించబడి రెగ్యులరైజ్ చేయబడిన ఉద్యోగులకు ప్రభుత్వం కొత్త షరతు విధించింది. రెండేళ్ల ప్రొబెషనరీ పీరియడ్‌ను పూర్తి చేసుకున్న తరువాతే రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించబడుతారని ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో 52 మంది, జూనియర్ కళాశాలల్లో 131 మంది, పాలిటెక్నిక్ కళాశాలల్లో 60 మంది, వైద్య ఆరోగ్య శాఖలో 45 మంది ఉద్యోగులను ప్రభుత్వం ఇటీవల క్రమబద్ధీకరించింది. వీరంతా పని చేస్తున్న చోటనే పోస్టింగ్‌లు పొందారు. కొంత మంది ఉద్యోగుల వయస్సు ఎక్కువగా ఉండటంతో తక్కువ సర్వీసును పొందనున్నారు.

లక్కంపల్లి శివారులో రోడ్డు ప్రమాదం

నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండలంలోని లక్కంపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన ఆటో, కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మహిళలతో పాటు ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. లక్కంపల్లికి చెందిన మహిళలు సోమవారం సాయంత్రం అంగడి కోసం నందిపేటకు వెళ్లి తిరిగి ఆటో వస్తున్నారు. కాగా లక్కంపల్లి నుండి ఎదురుగా వస్తున్న కారు వేగంగా వచ్చి ఆటోని ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణం చేస్తున్న చౌదరి లక్ష్మి అనే మహిళకు రెండు కాళ్లు విరిగిపోగా రాంపూర్ సాయమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ముదిరాజ్ లక్ష్మి, మాదరి లక్ష్మిలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ జెల్ల ముత్యం కంటితో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి.

గర్భిణులకు పరీక్షలు తప్పనిసరి



ఆర్మూర్ : గర్భిణులు ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని గోవింద్‌పేట్ పీహెచ్‌సీ వైద్యురాలు మానస సూచించారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో సోమవారం అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మానస మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనత అధిగమించడానికి వైద్యుల సలహా మేరకు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఆనవాల, స్టాఫ్ నర్స్‌లు తరంగిణి, కల్పన, ఆరోగ్య కార్యకర్తలు ఎస్తేరు రాణి, సుల్తానా, విజయ, హిమజ, శ్యామల, గర్భిణులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 –	ఫాస్ట్ ఎక్స్–3డీ (తెలుగు) 1.00 చక్రవ్యూహం - 4.00 అహింస - 6.30 బిచ్చగాడు 2 - 9.55
స్క్రీన్-2 –	బిచ్చగాడు(2) - 12.20 మేమ్‌ఫేమస్–3.35, పరేషాన్– 6.45 2018 - 9.40
స్క్రీన్-3 –	అహింస- 12.35 ; 2018 - 4.00 నేను స్టూడెంట్ సర్ - 7.10, 10.00
స్క్రీన్-4 –	మేమ్‌ఫేమస్ - 12.25 స్పైడర్‌మాన్ అక్రాస్ (తె) - 3.35, 9.45 ; (ఇంగ్లిష్) - 6.40

హన్మాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన



నవీపేట : మండలంలోని పోతంగల్‌లో రూ. 90 లక్షల దేవాదాయ శాఖ నిధులతో నిర్మించిన శివపంచాయతన ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాంకిషన్‌రావ్ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు జరుగనున్న ఉత్సవాలలో అన్నదానం చేయనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీంధర్‌రావ్, ఉప సర్పంచ్ వీణ నవీన్, ఆలయ కమిటీ ప్రతినిధులు సాధశ్రీనివాస్, రాజు, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

7,8 తేదీల్లో ధ్వజస్తంభం..



ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్‌లోని జర్నలిస్ట్ కాలనీలో ఉన్న హనుమాన్ ఆలయంలో ఈనెల 7,8 తేదీల్లో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల శివరాజ్ తెలిపారు. సోమవారం కాలనీ కమిటి అధ్యక్షుడు గోసికొండ అశోక్, కార్యవర్గ సభ్యులతో కలిసి ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. 7వ తేదీ బుధవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరుగుతాయని, 8న మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందన్నారు. కాలనీ కమిటీ కార్యదర్శి కమలాకర్, ఉపాధ్యక్షుడు కొక్కెరభూమన్న తదితరులున్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి శివాలయంలో స్వామివారిని పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. దీంతో పాటు రామాలయం, దత్త్రాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మతల్లి, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో పల్లకీసేవ నిర్వహించారు. అన్నదాన ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ గంగారెడ్డి, చిన్నారెడ్డి, గంగాకిషన్, నక్కల లక్ష్మణ్, కొడిగెల మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధనలక్ష్మి విగ్రహ పున:ప్రతిష్ఠాపన..

నందిపేట్ (ఆర్మూర్) : నందిపేట మండలంలోని చింరాజుపల్లి శివారులోని సురేష్‌నగర్ కాలనీలో ధనలక్ష్మి అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించారు.

